ఆంధ్రప్రదేశ్ తెలుగు దినపత్రిక

www.epaper.nijamnews.in

నిజం

చెప్తుతాం

సంచిక : 01 సంపుటి : 55 ఎడిటర్ : క్రాంతి కుమార్ 10 - 11 - 2024 ఆదివారం 4 పేజీలు వెల : 4/-

# రాష్ట్రాలను ఏటీఎం చేసుకున్నారు : ప్రధాని

- వనరులను దోపిడీ చేస్తున్నారు..
- మహారాష్ట్రను ఏటీఎం కానివ్వం
- కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగిన ప్రధాని
- మహారాష్ట్రలో మోదీ సుడిగాలి పర్యటన



**నాగ్‌పూర్ / నాందేడ్ , ( నిజం న్యూస్ ) :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఆ రాష్ట్రంలో సుడిగాలి పర్యటన చేశారు. నాగ్‌పూర్ సమీపంలోని అకోలా, నాందేడ్ సహా పలు నియోజకవర్గాల్లో బీజేపీ నేతృత్వంలోని 'మహాయుతి' కూటమి అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్‌పాలిత రాష్ట్రాలను ఆ పార్టీ నేతలు, ముఖ్యంగా రాజకుటుంబం ఏటీఎంలుగా భావిస్తోందని, రాష్ట్రాల ఆర్థిక మూలాలను దోపిడీ చేస్తోందని దుయ్యబట్టారు. తాము అంబేద్కర్ వారసులమని చెప్పుకొనే కాంగ్రెస్.. రాజ్యాంగ నిర్మాత కోసం ఏం చేసిందో చెప్పాలన్నారు. అకోలా నియోజకవర్గంలో ప్రధాని మాట్లాడుతూ.. "ఎక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందో ఆ రాష్ట్రం ఆ రాజ కుటుంబానికి ఏటీఎం. కానీ, మహారాష్ట్రను మాత్రం వారికి ఏటీఎం కానివ్వబోం" అన్నారు. "అంబేద్కర్ పంచతీర్థాలను మీరెప్పుడైనా సందర్శించి ఉంటే నిరూపించండి" అని కాంగ్రెస్ నేతలకు ప్రధాని సవాల్ విసిరారు. అంబేద్కర్ జన్మస్థలం మౌ, లండన్‌లోని ఆయన నివాసం, నాగ్‌పూర్‌లోని దీక్షా భూమి, ఢిల్లీలోని అంబేద్కర్ మహాపరినిర్వాణ స్థల్, ముంబైలోని చైత్యభూమిలను అంబేద్కర్ పంచతీర్థాలుగా అభివర్ణించారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో హరియాణా ప్రజలు ఐక్యంగా ఉండి కాంగ్రెస్ పార్టీ కుట్రను భగ్నం చేశారని, మహారాష్ట్ర ప్రజలు కూడా ఐక్యంగా ఉండి కాంగ్రెస్ కుట్రలను ఛేదించాలని ప్రధాని పిలుపునిచ్చారు. "కాంగ్రెస్ కులాల మధ్య చిచ్చుపెడుతోంది. కాంగ్రెస్ నేతృత్వంలోని మహావికాస్ అఘాడీ కూటమి అవినీతి, కుంభకోణాలకు పరాకాష్ఠ. ఆ కూటమి నేతలు లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నారు" అని నిప్పులుచెరిగారు. నాందేడ్‌లో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, దళితులు, ఆదివాసీలు ఐక్యంగా ఉండడంతో కాంగ్రెస్ పునాదులు కదిలిపోతున్నాయన్నారు. "కాంగ్రెస్‌నేతలు ఇటీవల 'రెడ్ బుక్' చూపుతున్నారు. దీనికి 'భారత రాజ్యాంగం' అని పేరు పెట్టారు. కానీ, లోపలన్నీ ఖాళీ పేజీలే. ఆ పార్టీ నేతల దురదృష్ట, దౌర్భాగ్యకర రాజకీయాలతో దేశం దిగ్భ్రాంతికి గురవుతోంది" అని మోదీ అన్నారు.

# బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ రాజ్యాంగాన్ని నాశనం చేయాలనుకుంటున్నాయి : రాహుల్

**న్యూఢిల్లీ , ( నిజం న్యూస్ ) :** బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు రాజ్యాంగాన్ని నాశనం చేయాలనుకుంటున్నాయి. అయితే మేము దాన్ని రక్షించుకుంటూనే ఉంటాము అని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్‌గాంధీ అన్నారు. శనివారం జార?ండ్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన బహిరంగ సభలో రాహుల్ మాట్లాడుతూ.. 'ఇండియా బ్లాక్ భాగస్వామ్య పార్టీల్ని గెలిపిస్తే రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తాయి. దేశంలో సిద్ధాంతాల యుద్ధం నడుస్తోంది. ఒకవైపు ఇండియా బ్లాక్, మరోవైపు బిజెపి ఆర్‌ఎస్‌ఎస్‌లు ఉన్నాయి. ఒకవైపు ప్రేమ, ఐక్యత, సోదరభావం ఉంటే.. మరోవైపు హింస, కోపం, అహంకారం ఉన్నాయి. ఇండియా బ్లాక్ రాజ్యాంగాన్ని పరిరక్షించాలనుకుంటుంటే.. బిజెపి ఆర్‌ఎస్‌ఎస్‌లు దాన్ని నాశనం చేయాలనుకుంటున్నాయి' అని ఆయన అన్నారు.



### తెలంగాణలో కుల గణన మొదలైంది

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి సర్కార్ కుల గణనను ప్రారంభించిందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఈ సమగ్ర డేటాను ఉపయోగించి రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధికి సంబంధించిన విధానాలను రూపొందిస్తామని వెల్లడించారు. త్వరలో మహారాష్ట్రలో కూడా ఇదే జరగనుందన్నారు. ఇకపై దేశ వ్యాప్తంగా జరగబోయే కులగణనను మోడీ జీ ఆపలేరన్నారు. ఈ మేరకు శనివారం సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ప్రధాని మోడి, బిజెపిపై రాహుల్ గాంధీ కౌంటర్ ఇచ్చారు. దేశ వ్యాప్తంగా సమగ్ర కుల గణన చేపట్టడం బిజెపికి ఇష్టం లేదన్న సంగతి ఇప్పటికే ప్రజలందరికీ తెలిసిందని చెప్పారు. 'నేను మోడీ జీకి స్పష్టంగా చెప్పాలనుకుంటున్నా. దేశవ్యాప్తంగా కుల గణనను మీరు ఆపలేరు. త్వరలో పార్లమెంట్‌లోనే కుల గణనను ఆమోదించి రిజర్వేషన్ల పై ఉన్న 50 శాతం పరిధిని బద్దలు కొడతాం' అని ట్వీట్ చేశారు. తెలంగాణ సర్కార్ చేపట్టిన కులగణన సర్వే పై కాంగ్రెస్ విడుదల చేసిన హిందీ సాంగ్ తో కూడిన వీడియోను ఈ ట్వీట్ కు అటాచ్ చేశారు. ఇందులో తెలంగాణ గవర్నర్ బిష్ణు శర్మ డేటాను సేకరిస్తోన్న అధికారులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన సర్వే జరుగుతోన్న తీరు చూడవచ్చు.

# కొత్త నాయకత్వాన్ని తయారు చేయండి : పవన్



**అమరావతి , ( నిజం న్యూస్ ) :** నామినేటెడ్ పదవులు పొందిన నాయకులు..కొత్త నాయకత్వాన్ని తయారు చేయాలని జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ సూచించారు. మంగళగిరిలోని జనసేనపార్టీ కార్యాలయంలో శనివారం రెండో విడతలో నామినేటెడ్ పోస్టులు పొందిన నేతలతో ఆయన సమావేశమయ్యారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు, అవినీతి పునరావృతం కాకుండా పనిచేయాలని ఈ సందర్భంగా పవన్ సూచించారు. అన్ని సామాజిక తరగతులకు చెందిన ప్రజలు ఆదరిస్తేనే నాయకుడు అవుతారని, కుల,మత, ప్రాంతాలకు, రాజకీయాలకు అతీతంగా నడుచుకోవాలని, సామాన్యులకు అండగా నిలువాలని ఉద్బోధించారు. మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోలీస్ వ్యవస్థను బెదరిస్తున్నారని పవన్‌కల్యాణ్ ఆరోపించారు. కాగా టిటిడి సభ్యులుగా బాధ్యతలు స్వీకరించిన బి మహేందర్‌రెడ్డి, అనుగోలు రంగశ్రీ, బి ఆనందసాయి విడిగా పవన్‌తో భేటీ అయ్యారు.

# ఏకపక్షంగా వైసిపి నేతల అరెస్టులు

**: మాజీ మంత్రి అంబటి రాంబాబు**



**అమరావతి , ( నిజం న్యూస్ ) :** సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు పెట్టారన్న అభియోగంపై వైసిపి కార్యకర్తలు, నాయకులను పోలీసులు ఏకపక్షంగా అరెస్టు చేస్తున్నారని మాజీ మంత్రి

4వ పేజీలో

# ప్రభుత్వ సలహాదారులుగా షరీఫ్, చాగంటి

**అమరావతి , ( నిజం న్యూస్ ) :** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా శాసనమండలి మాజీ చైర్మన్ మహమ్మద్ షరీఫ్ (మైనార్టీ అఫైర్స్), ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు (స్టూడెంట్స్ ఎథిక్స్ అండ్ వాల్యూస్)ను నియమించనుంది. వీరితో పాటు 59 నామినేటెడ్ పదవులకు సంబంధించిన జాబితా శనివారం విడుదలైంది. అయితే ఇందుకు సంబంధించిన అధికారిక ఉత్తర్వులు రావాల్సి ఉంది. వీటిల్లో 57 కార్పొరేషన్ల చైర్మన్ల పేర్లు ఉన్నాయి. 49 టిడిపికి, 9 జనసేనకు, బిజెపికి ఒకటి చొప్పున కేటాయింపులు జరిగాయి. టిడిపికి చెందిన మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిని అగ్రికల్చర్ మిషన్ చైర్మన్‌గా నియమించారు. ఇదే పార్టీకి చెందిన కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌కు స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ మిషన్‌కు, ఎపి బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్‌గా నీలాయపాలెం విజయకుమార్, జి కోటేశ్వరవును గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌గా, ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ ఆథారిటీ చైర్మన్‌గా ఆనం వెంకట రమణారెడ్డి, ఫైబర్‌నెట్ చైర్మన్‌గా జివి రెడ్డి, జనసేన నేత చిల్లపల్లి శ్రీనివాసరావకు ఎపి వైద్య సేవా మౌళిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా ఎంపిక చేశారు.

# కేబినెట్ హోదాతో షరీఫ్ పదవిపై జిలానీ హర్షం

**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ ( నిజం ప్రతినిధి, రామరాజు ) నవంబర్ 9 :** కష్ట పడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు తెలుగుదేశం పార్టీలో తప్పా మరే పార్టీలో ఉండదని ఇందుకు తార్కాణం రాష్ట్ర మైనార్టీస్ సలహా దారుడుగా సీఎం చంద్రబాబు నియమించడం ఎమ్‌ఏ షరీఫ్ పెద్ద ఉదాహరణ అని తెలుగు దేశం నాయకులు, రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ జహీరుద్దీన్ జిలానీ అన్నారు. ఈమేరకు ఆయన మాట్లాడారు.గతంలో ఎన్నో పదవులు నిర్వహించారని, నీతి నిజాయితీలకు మారుపేరు షరీఫ్ అని సీఎం చంద్రబాబు అడుగుజాడలలో నడవడం ఆయనకే సాధ్యమని ఆయన కొనియాడారు. మైనారిటీలకు సంక్షేమ పథకాలను అందించి వారిని అభివృద్ధి పథంలో తీసుకువచ్చి వారి మన్ననలు కూటమి ప్రభుత్వం పొందాలని



జిలానీ ఆకాంక్షించారు. జిలానీ వెంట కరిముల్లా, కసమూర్, మౌలానా తదితరులు ఉన్నారు.

# పర్యాటకరంగాన్ని కొత్త పుంతలు తొక్కిస్తాం : చంద్రబాబు

**అమరావతి , ( నిజం న్యూస్ ) :** 'విజయవాడ పున్నమిఘాట్ నుండి సీ ప్లేన్‌లో శ్రీశైలం పాతళ గంగ వరకు అక్కడి నుండి రోప్‌వేలో శ్రీశైలానికి..' అక్కడ పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం తిరిగి అదే విధంగా విజయవాడకు ! ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి పర్యటన సాగిన తీరిది! అంతకుముందు శనివారం మధ్యాహ్నం పున్నమిఘాట్‌లో సీ ప్లేన్ డెమో లాంచ్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి సీ ప్లేన్‌లో ప్రయాణం చేసి శ్రీశైలంకు చేరుకున్నారు. పాతాళగంగలో సీ ప్లేన్ సురక్షితంగా ల్యాండ్ అవడంతో అక్కడకు చేరుకున్న





ప్రజలు, ప్రజా ప్రతినిధులు హర్షధ్వానాలు చేశారు. అప్పటికే అక్కడకు చేరుకున్న పలువురు మంత్రులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. అక్కడి నుండి రోప్‌వేలో శ్రీశైలానికి చేరుకున్న చంద్రబాబు నేరుగా మల్లికార్జున స్వామి ఆలయానికి వెళ్లారు. అంతకుముందు విజయవాడలో మాట్లాడుతూ రానున్న రోజులో రాష్ట్ర పర్యాటక రంగం కొత్త పుంతలు తొక్కనుందని చెప్పారు. పర్యాటక రంగ అభివృద్ధితో లక్షలాదిమందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, ఎన్ని కష్టాలున్నప్పటికీ వాటిని అధిగమించి రాష్ట్రానికి పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. రాష్ట్రంలో

4వ పేజీలో

# అత్యంత క్లిష్టమైన వాస్కులర్ శస్త్రచికిత్స ద్వారా 65 సం.ల వయస్సు కలిగిన వ్యక్తికి నూతన జీవితాన్ని అందించిన మెడికవర్ హాస్పిటల్స్ వైద్య నిపుణులు




**కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ ( నిజం ప్రతినిధి ) నవంబర్ 9 :** 65 సంవత్సరాలు వయస్సు గల శ్యామ్ కుమార్ అనే వ్యక్తి కొంత కాలం క్రితం మోటార్ బైక్ యాక్సిడెంట్ కు గురి అవ్వడం వల్ల ఎడమ కాలు కి చాలా గాయలు అవ్వడంతో దగ్గరలో ఉన్న హాస్పిటల్ లో ప్రథమ చికిత్స చేసి కొన్ని గాయాలకు కుట్లు వేశారు. కాని మరుసటిరోజు నుండి గాయాలు తగ్గకపోగా వాటి చుట్టు ఉండే చర్మం కూడ నల్లగా గాన్ గ్రీన్ లాగా మారిపోయి విపరీతమైన నొప్పి రావడం తో వెంటనే అతడు మెడికవర్ హాస్పిటల్లోని ప్రముఖ వాస్కులర్ అండ్ ఎండో వాస్కులర్ సర్జరీ సూపర్ స్పెసలిటీ డాక్టర్ గారైన డా. ఎస్ శ్రీరామ్ అమరేంద్ర బాబు గారిని సంప్రదించడం జరిగింది. డాక్టర్ ఆ వ్యక్తిను పరీక్షించిన తరువాత అతడు రెండు కాళ్లుకు రక్తప్రసరణ సరిగా లేదని గుర్తించారు. అతనకి సి.టి యాంజియోగ్రామ్ చేయించి అందులో అతని రెండు కాళ్ళుకు రక్తని సరపరా చేసే ఇలియాక్ ఆర్టరిస్ పూడికల పూర్తిగా మూసుకునిపోయి వున్నవి అని గుర్తించారు. అంతేకాకుండా ఎడమకాలుకి రక్తని సరపరా చేసే తొడ భాగంలోని రక్తనాళము కూడా పూడికల వలన పూర్తిగా మూసుకునిపోవడం గుర్తించారు. ఈ వ్యక్తి దీర్ఘకాలంగా అధిక రక్తప్రసరణ (బిపి) తో భాదపడుతూ ఉండడం మరియు 30 నుండి 40 సంవత్సరాలు ధూమపానం సేవించడం (సిగరెట్స్ తాగడం) వలన రెండుకాళ్ళకి రక్తని సరపర చేసే రక్తనాళాలు పూడికలతో మూసిపోయాయి అని డా. అమరేంద్ర బాబు వివరించారు. ఆ వ్యక్తికి రెండు కాళ్లకు రక్తప్రసరణను పునరుద్ధించడానికి గాను మెడికవర్ హాస్పిటల్ నందు డా. ఎస్ శ్రీరామ అమరేంద్ర బాబు గారు రక్తనాళ్లల శస్త్రచికిత్సను చేసి విజయవంతముగా రెండు కాళ్లకు రక్తప్రసరణను పునరుద్ధరణ చేసి అతని కాళ్ళను తీసివేయకుండా కాపాడి నడిచేలా చేయడం జరిగింది. ఈ శస్త్రచికిత్సలో బృహద్ధమని (అయోటా) నుండి కృత్రిమ గ్రాఫ్టులను ఉపయోగించి బైపాస్ సర్జరీ ద్వారా రక్తసరఫరా ను రెండు కాళ్లకు చేరేలా చేశారు. ఈ శస్త్రచికిత్సను అయోటో బై ఫిమరల్ ఆర్టరీ బైపాస్ మరియు లెఫ్ట్ ఫైమరల్ టు లెఫ్ట్ ప్లాప్టిటియల్ ఆర్టీరి బైపా సర్జరీగా చెబుతారు. ఈ శస్త్రచికిత్స ను మొటమొదటిసారిగా కాకినాడ పట్టణంలో మెడికవర్ హాస్పిటల్ జరిగినట్లు గా డా.ఎస్ శ్రీరామ అమరేంద్ర బాబు చెప్పారు. డా కిషోర్ కుమార్, అనస్థీషియా వైద్యులు మాట్లాడుతూ 12 గంటలు చేసిన ఈ సర్జరీ లో మత్తు చాలా పెద్ద పాత్ర పోషిస్తుంది అని అంతే కాకుండా సర్జరీ జరిగినంత సేపు పర్యవేక్షితునే ఉన్నాము అని తెలిపారు. డా. జగదీశ్వర రావు , క్రిటికల్ కేర్ వైద్యులు మాట్లాడుతూ ఇటువంటి అరుదైన శస్త్ర చికిత్స జరిగిన తర్వాత ఆ వ్యక్తి కి క్రిటికల్ కేర్ విభాగం లో కూడా అత్యంత జాగ్రత్తగా తగిన వైద్యము అందించడం వల్ల ఆ వ్యక్తి రెండు రోజులలోనే డిశ్చార్జ్ అవ్వడం జరిగింది. ఈ సందర్భముగా సెంటర్ హెడ్ శుభాకార రావు గారు మాట్లాడుతూ ఇటువంటి క్లిష్టమైన శస్త్ర చికిత్స చేయడం లో విజయం సాధించిన డా.ఎస్ శ్రీరామ అమరేంద్ర బాబు గారిని మరియు ఈ శస్త్ర చికిత్స లో పాల్గొన్న వైద్య బృందాన్ని అభినందించారు. అంతేకాకుండా మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ నందు అత్యాధునిక టెక్నాలజీ కలిగి మరియు అత్యంత క్లిష్టమైన శస్త్ర చికిత్సలు చేయడం లో ఎప్పుడు ముందే ఉంటుంది అని తెలిపారు.

## బొలిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో

# కాకినాడ ముంపు నివారణకు పరిశీలన చేపట్టిన పీపుల్స్ వరల్డ్ కమీషన్

**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ ( నిజం ప్రతినిధి ) నవంబర్ 9 :** జాతీయరహదారి రెండువైపులా వున్న కాకినాడ సామర్లకోట కెనాల్స్ మార్గాలను పీపుల్స్ వరల్డ్ కమీషన్ ఆన్ డ్రాఫ్ట్ అండ్ ఫ్లడ్ జాతీయ సేవా సంస్థ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యాన హైడ్రాలజిస్ట్ మంగళంపల్లి లక్ష్మీనర సింహం డాక్టర్ చిస్టా కిరణ్ జిల్లా కన్వీనర్ ప్రెసింగి ఆదినారాయణ దూసర్లపూడి రమణ రాజు ప్రత్యేక పరిశీలన నిర్వహించారు. సామర్ల కోట రైల్వే జంక్షన్ నుండి కాకినాడ ఇంద్రపాలెం లాకులు మేడలైన్ వంతెన వరకు పూడుకుపోయిన కెనాల్ దుస్థితిని అధ్యయనం చేశారు. శనివారం నాడు ఇంద్రపాలెం నుండి చీడిగ వంతెన మీదుగా వున్న ఏలేరు కాలువ మేడ లైను వంతెన నుండి బ్రహ్మం గారి మఠం వార్ఫ్ రోడ్ మీదుగా వినాయక సాగర్ ఏటిమోగ ఎర్ర



రోడ్ మీదుగా సముద్రానికి కలిసే ఉప్పుటేరు ను కాకినాడ చాప్టర్ ప్రతినిధి బృందం పరిశీలిస్తుందని తెలిపారు. జిల్లాలోని పర్యావరణ పరిరక్షణ ముంపు నివారణ వారసత్వ సంపద గుర్తింపు అంశాలపై కిరణ్ కంటి ఆసుపత్రి మీటింగ్ హాలులో శనివారం ఉదయం సమావేశం జరుగు తుందని పేర్కొన్నారు. దుగ్గన బాబ్జీ మురళీ కృష్ణ ఆకుల ప్రవీణ్ పాల్గొన్నారు.

# పేదలకు అన్నదానం

**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ ( నిజం ప్రతినిధి ) నవంబర్ 9 :** అన్నా ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజీలో 905వ రోజు పేదలకు అన్నదానం జరిగింది. విశాఖ జిల్లా తూర్పు నియోజకవర్గం ఫౌండేషన్ అధ్యక్షులుగా జి. శ్రీనివాసరావు ఎంపికైన సందర్భంగా పేదలకు అన్నదానం చేసినట్లు ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు తెలిపారు. తూర్పు నియోజకవర్గంలో ఫౌండేషన్ ద్వారా శ్రీనివాసరావు ఎన్నో కార్యక్రమాలు చేస్తూ తెలుగుదేశం పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నారన్నారు. భోజనవసతి కల్పించడంలో అండగా ఉంటున్న టిడిపి నాయకులు, ఫౌండేషన్ కుటుంబ సభ్యులు, మహిళా నాయకులు తదితరులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల సూర్యప్రసాద్పేదలకు అన్నదానం. కాకినాడ : అన్నా ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజీలో 905వ రోజు పేదలకు అన్నదానం జరిగింది. విశాఖ జిల్లా తూర్పు



నియోజకవర్గం ఫౌండేషన్ అధ్యక్షులుగా జి. శ్రీనివాసరావు ఎంపికైన సందర్భంగా పేదలకు అన్నదానం చేసినట్లు ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు తెలిపారు. తూర్పు నియోజకవర్గంలో ఫౌండేషన్ ద్వారా శ్రీనివాసరావు ఎన్నో కార్యక్రమాలు చేస్తూ తెలుగుదేశం పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నారన్నారు. భోజనవసతి కల్పించడంలో అండగా ఉంటున్న టిడిపి నాయకులు, ఫౌండేషన్ కుటుంబ సభ్యులు, మహిళా నాయకులు తదితరులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల సూర్యప్రసాద్ నగర ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కర్రి వీరబాబు మండపాక వీర వెంకట సత్యనారాయణ సురేష్ రమేష్ పౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేడే వెంకటయపాలెంలో కాపు వనసమారాధన కార్యక్రమం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ( రామచంద్రపురం ) నవంబర్ 9 ( నిజం న్యూస్ ) :** ఆదివారం రామచంద్రపురం మండలం వెంకటయపాలెంలో పేపకాయల బాబ్జి ఫంక్షన్ హాల్ నందు జరగనున్న కాపు వనసమరాధన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు సజావుగా సాగుతున్నట్లు కాపు నాయకులు తెలిపారు. రామచంద్రపురం నియోజకవర్గ వ్యాప్తంగా అనేకమంది కాపు ప్రముఖులు పాల్గొంటారని తెలియజేసారు. ప్రత్యేకించి కాపు యువత చురుగ్గా ముందుండి నడిపిస్తున్నారు. పెద్దలతో అన్ని విషయాలు సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్బంగా కాపు నాయకులు మాట్లాడుతూ... కాపు సామాజిక వర్గ ఐక్యతను మరింత పెంపొందించుటకు వన సమారాధన దోహదపడుతుందని పేర్కొన్నారు.

# బ్రహ్మశ్రీ చాగంటి కి అభినందనలు తెలియజేసిన హసన్ బాద సర్పంచ్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ( రామ చంద్రపురం) నవంబర్ 9 ( నిజం న్యూస్ ) :** ప్రముఖ ప్రవచనకారులు,బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము నైతిక విలువల సలహాదారుగా (క్యాబినెట్ ర్యాంక్) నియమించిన సంధర్బంగా రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్,చాగంటి సత్సంగ సభ్యులు నాగిరెడ్డి సతీష్ రావు కాకినాడ తిమ్మాపురంలో వారి స్వగ్రహం వద్ద కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవణ్ కళ్యాణ్ కి నాగిరెడ్డి సతీష్ రావు కృతజ్ఞతలు తెలియజేసారు.

# కార్తీక దిపోత్సవం" కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు

**తూర్పుగోదావరి జిల్లా ( రాజమండ్రి ) నవంబర్ 9 ( నిజం న్యూస్ ) :** రాజమహేంద్రవరంలో ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఈటీవీ లైఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "కార్తీక దిపోత్సవం" కార్యక్రమంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆయనతో పాటు , రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి, రాజమహేంద్రవరం సిటి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజా నగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ.



పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ... శివునికి అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసంలో దీపోత్సవం జరగడం కనుల పండుగలా ఉందని పేర్కొన్నారు. ఆది దేవుడు శివయ్య ఆశీస్సులతో రాష్టం సుభిక్షంగా అభివృద్ధి పథంలో ముందుకు నడవాలని ఆకాంక్షించారు.

# 108 స్తంభాల ఆలయం దర్శించుకున్న ఎమ్మెల్యే నల్లమిల్లి దంపతులు



**తూర్పుగోదావరి జిల్లా ( బిక్కవోలు ) నవంబర్ 9 ( నిజం న్యూస్ ) :** బిక్కవోలు మండలం ఇల్లపల్లి గ్రామంలోని శ్రీ సత్య రామ తిలక్ ఆశ్రమంలోని 108 స్తంభాల గుడిని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే గోతులాభారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేకి స్థానికులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముక్కోటి దేవతలు కొలువైన గోమాత పూజ భారతీయ సంస్కృతిలోభాగం అన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు శ్రీధర్, సుబ్బా రావు,చిరంజీవి రాజు అవ్వలస్వామి, సోమన్న చౌదరి యువరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా పామ్ ఆయిల్ రైతుల విషయంలో అనపర్తి శాసనసభ్యులు రామకృష్ణారెడ్డి తీసుకుంటున్న చర్యలు పట్ల పామాయిల్ రైతుల తరపున పుట్టా సోమన్న చౌదరి వ్యక్తిగతంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .

# రాజీవ్ గాంధీ లా కళాశాల వారి లీగల్ అవేర్నెస్ ప్రోగ్రామ్

**కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ ( నిజం ప్రతినిధి ) నవంబర్ 9 :** కాకినాడ గ్రామం సూర్యారావుపేట గ్రామ పంచాయితీ నందు రాజీవ్ గాంధీ లా కాలేజ్ ఆధ్వర్యంలో లీగల్ అవేర్నెస్ క్యాంప్ నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ శ్రీ నరహరశెట్టి రవికిషోర్ గ్రామ ప్రజలు ప్రాథమిక చట్ట పరమైన హక్కులు వాటిని వినియోగించే విధానమును ఈ లీగల్ అవేర్నెస్ క్యాంప్ ద్వారా తెలియ చెప్పటానికి ముందుకు వచ్చిన రాజీవ్ గాంధీ లా కాలేజ్ అధ్యాపకులను మరియు విద్యార్థులను అభినందించారు. ఇటువంటి కార్యక్రమములు ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి ప్రాథమిక చట్టములు వాటి యొక్క ప్రాముఖ్యత విధి విధానములో అనుసరించవలసిన పద్ధతుల్ని తెలుసుకోవడానికి మంచి అవకాశము అని అన్నారు. రాజీవ్ గాంధీ లా కాలేజ్ నిర్వహిస్తున్న ఉచిత లీగల్ సర్వీసెస్ ద్వారా ఎంతో మంది ప్రజలకి లబ్ది చేకూరుస్తుందని అన్నారు.రాజీవ్ గాంధీ లా కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ లా కాలేజ్ మరియు విద్యార్థులతో పాటుగా సిబ్బంది వారిచే ఫ్రీ లీగల్ సెల్ నిర్వహించబడుతుందని వాటి ద్వారా సలహాలు సూచనలు పొందవచ్చని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు చెప్పటం జరిగినది. లా కాలేజ్ సీనియర్ ప్రొఫెసర్ శ్రీ జంపన ప్రసాద్ మాట్లాడుతూ "సాధారణ చట్ట విధానములు ప్రజలు తెలుసు కోవడం ద్వారా వాటి పై అవగాహన పెంపొందించుకోవడం అవశ్యకమని ఆయన అభిప్రాయపడ్డారు. డాక్టర్ వై వసంత ఈ కార్యక్రమంలో విద్యార్థులతో 1. మోటార్ వెహికల్ యాక్ట్ - సత్య శ్రీ, 2. పాస్కో చట్టం/చైల్డ్ అబ్యూస్ యాక్ట్-సుగుణ గంగ , 3. కార్మిక చట్టం - భార్గవి., 4. ఉమెన్ ప్రొటెక్షన్ యాక్ట్-సుకన్య, విజయ్ కుమార్ ,5. కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్-లిఖిత, 6. సైబర్ క్రైమ్స్-అనుష్క , 7. ప్రాథమిక చట్టం హక్కు-అభిషేక్ , 8. ఎఫ్




ఐ ఆర్-విజయ్ , 9. నిగోసిబుల్ ఇన్స్టుమెంట్ యాక్ట్-శ్రీదేవి , 10. ల్యాండ్ డిస్ప్యూట్స్-శశికళ మరిన్ని చట్టములు వాటి యొక్క విధి విధానాన్ని చెప్పటం జరిగింది. కార్యక్రమంలో పలు గ్రామ ప్రజలు వారి యొక్క సమస్యలను లీగల్ సెల్లో అడగటం వాటికి సమాధానాలు చెప్పటం జరిగినది. గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా సాధారణమైన ప్రజానీకానికి చట్టం వాటి యొక్క ప్రాముఖ్యత తెలుస్తుంది మరియు ఈ విధముగా అందుబాటులో ఉండటం చేత ఎంతోమంది లబ్ధి పొందవచ్చు అని అభిప్రాయపడ్డారు. చివరిగా కార్యక్రమాన్ని జాతీయ గీతం ఆలపించి ముగించినారు. ఈ కార్యక్రమం పాల్గొన్న ప్రతి అధ్యాపక సిబ్బందిని మరియు విద్యార్థులను కళాశాల చైర్మన్ శ్రీ విశ్వం శ్రీమహావిష్ణువు అభినందించారు

# విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ జిల్లా కాంగ్రెస్ నిరసన

**ఏలూరు నవంబర్ 9 ( నిజం పత్రిక ప్రతినిధి ) :** పెంచిన విద్యుత్ చార్జీలను నిరసిస్తూ పిసిసి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఆర్ఆర్ పేటలోని విద్యుత్ భవనం వద్ద లాంతర్లు పట్టుకొని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజలపై ఆర్థిక భాగం మోపే విద్యుత్ ఛార్జీలు పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజనాల రామ్మోహన్ రావు, జిల్లా ఇన్చార్జి సంజీవరెడ్డి, చింతలపూడి నియోజకవర్గం కోఆర్డినేటర్ ఉన్నమట్ల ఎలిజా, దెందులూరు నియోజకవర్గం కోఆర్డినేటర్ ఆలపాటి నరసింహా రావు, ఉంగుటూరు నియోజకవర్గం కోఆర్డినేటర్




పెద్దిరెడ్డి సుబ్బారావు, నూజివీడు నియోజకవర్గం కోఆర్డినేటర్ మారీదు కృష్ణ, కైకలూరు నియోజకవర్గం కోఆర్డినేటర్ బొడ్డు నోబుల్, పోలవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ బండి విజయభాస్కర్, పార్టీ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

# సంక్షేమ గృహాల్లో వసతి సౌకర్యాలు మెరుగుపరచడానికి చర్యలు చేపడతాం

## - జనసేన ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు



**ఏలూరు ( నిజం ప్రతినిధి ) నవంబర్ 9 :** సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు తాగునీటికి, వాడుక నీటికి చూడాలని జనసేన పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు సూచించారు. శుక్రవారం స్థానిక అమీనా పేటలోని అంబేద్కర్ సైన్స్ పార్క్ వద్ద ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహం బీసీ హాస్టల్స్ లను పరిశీలించారు. గత వైసిపి ప్రభుత్వం లో బటన్ నొక్కుడు, అందిన కాడికి మెక్కుడు కార్యక్రమం మినహా మిగిలిందేమి లేదన్నారు. పేద విద్యార్థుల చదువు కోసం ఏర్పాటైన సంక్షేమ వసతి గృహాల నిర్వహణ, సౌకర్యాల కల్పనను వైసిపి ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. హాస్టల్ ల నిర్వహణ, మరమ్మత్తుల కోసం గత ఐదేళ్లుగా చెల్లి గవ్వ కూడా ఇవ్వలేదన్నారు కాస్మెటిక్ చార్జీలా చెల్లింపును నిలిపివేసిందన్నారు. హాస్టల్లో ఉన్న బాలికలను వారికి ఉన్న సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్ వార్డెన్కు సైతం బాలికల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఏలూరు హెడ్ క్వార్టర్ లోని హాస్టల్స్ ను పరిశీలించడం జరిగిందన్నారు. ఆర్ ఓ ప్యూరిఫైయర్ వాటర్ సదుపాయం కల్పించాలని, ఓ వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలని విద్యార్థులు ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడుకు విన్నవించారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి, పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్తామని, తక్షణమే ఈ సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అప్పుడు విద్యార్థి..ఇప్పుడు రాష్ట్ర మంత్రి

## చదువుకున్న కళాశాలకే రాష్ట్ర మంత్రి హెూదాలో ముఖ్యఅతిథిగా సుభాష్



**తూర్పుగోదావరి జిల్లా ( అమలాపురం ) నవంబర్ 9 ( నిజం న్యూస్ ) :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు అరుదైన గౌరవం లభించింది. తాను చదువుకున్న కళాశాలకే రాష్ట్ర మంత్రి హెూదాలో ముఖ్యఅతిథిగా హాజరైన సంఘటన శనివారం అమలాపురంలో చోటుచేసుకుంది. తమ కళాశాలలో చదువుకుని, మంత్రి హెూదాలో కళాశాలలో జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావడం అటు కళాశాల యాజమాన్యం ఇటు విద్యార్థి లోకంలో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. వివరాల్లోకెళ్తే శనివారం అమలాపురం ఎస్ కె బీ ఆర్ కళాశాలలో "చదువుల కోసం పని" ఆవిష్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సుభాష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అమలాపురం ఎంపీ హరీశ్ మాధుర్ ఎమ్మెల్సీలు సూర్యనారాయణ రావు, ఇజ్రాయెల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ కళాశాల ప్రాంగణంలో ప్రవేశించగానే "మా కళాశాల పూర్వపు విద్యార్థి "అంటూ విద్యార్థులు కేరింతలు కొడుతూ మంత్రి సుభాష్ కు స్వాగతం చెబుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. స్వాగత ద్వారాలు, ఫ్లెక్సీలు ఏర్పాటుచేసి కాలేజీ యాజమాన్యం తమ ఆనందాన్ని, అభిమానాన్ని చాటుకున్నారు.. అనంతరం మంత్రి సుభాష్ కళాశాలలో ఏర్పాటుచేసిన "చదువుల కోసం పని" శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. తదనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. తాను చదువుకున్న కళాశాల కి మంత్రి హెూదాలో రావటం, విద్యార్థులతో మమేకం అవ్వటం జీవితంలో మరపురాని అనుభూతిని మిగిల్చిందన్నారులి. ఈ సంతోషం పది కాలాలు పదిల పరచుకుంటానన్నారు. విద్యార్థి దశ ప్రతి ఒక్కరి జీవితంలో మధురమైన క్షణాలని మంత్రి తన విద్యార్థి దశను జ్ఞాపకం చేసుకున్నారు. విద్యార్థులు అందరూ చక్కగా చదువుకుని ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్న రంగాల్లో ప్రావీణ్యం సంపాదించి ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల పై పెట్టుకున్న ఆశలను అడియాశలు చేయకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకొని జీవిత కలలను సాకారం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యకు సంబంధించి ఏ కార్యక్రమం చేపట్టిన తన పూర్తి సహకారం అందిస్తానని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ రావు, ఇజ్రాయెల్, మాట్లాడుతూ ఒక ప్రణాళిక ద్వారా చదువుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలని కోరారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు చెప్పిన గురువులను ఎన్నడు మరచిపోకూడదని హితవు పలికారు. కళాశాల కరస్పాండెంట్ ఎన్ సుబ్బరాజు, ప్రిన్సిపల్ ఎన్. శ్రీనివాస్ రావు, బంగార్రాజు, దత్తు, కామేశ్వరరావు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థి మృతిపై సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ : పీఓ అశుతోష్ శ్రీవాస్తవ




**పార్వతీపురం, నవంబర్ 09 ( నిజం చెపుతాం ప్రతినిధి) :** గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థి నిమ్మక జీవన్‌కుమార్ మృతిపై విచారణ చేపట్టాలని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ అధికారులను ఆదేశించారు. ఇందుకు బృందం ఏర్పాటుకు ఆదేశాలు జారీచేశారు. జియమ్మవలస మండలం రావాడ రామభద్రపురం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో 7వ తరగతి విద్యార్థి మృతి చెందిన సంగతి విదితమే. అందులోభాగంగా పీఓ శనివారం ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. పాఠశాలను తనిఖీ చేసి జీవన్ కుమార్ మృతిపై విద్యార్థులు, హెచ్ ఎం, ఉపాధ్యాయులు, వైద్యాధికారితో చర్చించారు. అనంతరం పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, వసతి గృహం, కిచెన్, మరుగుదొడ్లు, పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. ఆశ్రమ పాఠశాలలో అందుతున్న నాణ్యమైన విద్య , వైద్య సదుపాయాలు, పోషక విలువలు కూడిన ఆహారంపై విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో విద్యార్థులు మృతి చెందడం పట్ల సిబ్బందిపై పీఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కారాదని, అయితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, వసతి గృహాలోని విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయాలని, ఆరోగ్యం లేని వారిని ముందుగా గమనించి అవసరమైన మందులను అందించాలని సూచించారు. ఈ పర్యటనలో హెచ్ఎం ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకపక్షంగా వైసిపి నేతల అరెస్టులు

**ఒకటి తరువాయి**

అంబటి రాంబాబు ఆరోపించారు. వైసిపి నాయకులపై టిడిపి వారు అసభ్య పదజాలంతో పోస్టింగ్‌లు పెట్టినా వారిపై ఏ విధమైన చర్యలూ లేవన్నారు. పోలీసుల తీరును నిరసిస్తూ అంబటి రాంబాబు ఆధ్వర్యంలో వైసిపి జిల్లా నాయకులు ఎస్‌పిని కలిసి ఫిర్యాదు చేశారు. మీడియాతో అంబటి మాట్లాడుతూ%ో% సోషల్ మీడియా పోస్టులు అంటూ వేరే కేసులు పెట్టి అరెస్టు చేసి జైలుకు పంపుతున్నారని చెప్పారు. చిలకలూరిపేట వద్ద ఈ నెల నాలుగున తమ పార్టీ నాయకులు సుధారాణిని తీసుకువెళ్లి ఎనిమిదో తేదీ రాత్రి జడ్జి ముందు ప్రవేశపెట్టారన్నారు. తనను కొట్టారని జడ్జి ముందు సుధారాణి చెప్పారని, గాయాలను కూడా చూపించిందని తెలిపారు. పోలీసుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తాము న్యాయపోరాటం చేస్తామన్నారు. అంబటి వెంట ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, మేయర్ కావటి మనోహర్ నాయుడు, డిప్యూటీ మేయర్‌వనమా బాల వజ్రబాబు, పార్టీ నాయకులు, ఉన్నారు.

## పీఠాధిపతుల ఆశీస్సులు తీసుకున్న టిటిడి పాలక్ మండల సభ్యులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా ( నిజం న్యూస్ బ్యూరో ) నవంబర్ 9 :** తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసి తిరుపతి నుండి బయలుదేరిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు పలువురు పీఠాధిపతులు ఆశీస్సులు అందించారు. రేణిగుంట విమానాశ్రయంలో కుర్తాల పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ సిద్దేశ్వర నంద భారతి స్వామి వారు జ్యోతుల నెహ్రూ కుటుంబ సభ్యులను దీవించి ఆశీస్సులు అందించారు. అనంతరం కనెక్టివిటీ విమానంలో శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్న ఆయనను శృంగేరి పీఠం తెలుగు రాష్ట్రాల ప్రతినిధి బంగారయ్య శర్మ జ్యోతుల నెహ్రూను కలిసి ఈనెల 26వ తేదీ గండేపల్లి మండలం నాయకంపల్లి గ్రామంలో భారతదేశంలోని అతిపెద్ద అగ్నిహెూత్రుని ఆలయం శంకుస్థాపన పనులపై చర్చించారు. అనంతరం నెహ్రూకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల నెహ్రూ కుటుంబ సభ్యులు స్థానిక నేతలు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పోస్టుల భర్తీలో జూనియర్ బొడ్డుకు అవకాశం



**కాకినాడ జిల్లా ( నిజం న్యూస్ బ్యూరో ) నవంబర్ 9 :** ఉమ్మడి కూటమిలో భాగంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో పలు కార్యక్రమాలతో పేరొందినబొడ్డు వెంకట రమణ చౌదరి, రాజా నగరం సీటు విషయంలో త్యాగం చేయడంతో ఆయనను కనిపెట్టిన అధిష్టానం బొడ్డు భాస్కర రామారావు (లేటు) తనయుడు బొడ్డు వెంకటరమణ చౌదరి కి నామినేటెడ్ పోస్టుల్లో భాగంగా ఉమ్మడి కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక పోస్ట్ ను ఆయనకు అందించారు. రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ కార్పరేషన్ చైర్మన్ గా ఆయనను నియమిచడంపై, పలువురు బొడ్డు కార్యకర్తలు అటు చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలుపుతూ హార్షాతిరేకలు వ్యక్తం చేశారు. నియమితులైన శ్రీ బొడ్డు వెంకట రమణ చౌదరికి ఉమ్మడి తూర్పు గోదావరి, అమలాపురం, కాకినాడ జిల్లాలో పలువురు నేతలు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# జీకే వీధి మండలంలో టెంపుల్ టూరిజం ఏర్పాటుకు ప్రణాళిక



**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా ( నవంబర్ 9 ) :** గూడెం కొత్తది మండలంలో టెంపుల్ టూరిజం ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని మండల తాసిల్దార్ టి రామకృష్ణ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులకు ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. జీకే వీధి మండలంలో ఆంధ్ర తెలంగాణ ఒరిస్సా ఛత్తీస్గడ్ రాష్ట్రాలకు చెందిన భక్తులు దారకొండ దారాలమ్మ తల్లి, సీలేరు మారమ్మ తల్లి ఆలయాలకు అధికంగా వస్తున్నారని తెలిపారు. వీటితోపాటు సీలేరు ఐస్ గడ్డ, దారకొండ, దోనిగుమ్మల జలపాతాలు ఆధునికరిస్తే పర్యటకులు పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వపరంగా ఈ ప్రాంతాల్లో కాటేజీలు లేవని, హరిత రిసార్ట్స్ వంటి ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తే ప్రభుత్వానికి కూడా ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు ప్రణాళిక తయారుచేసి ప్రతిపాదనలు పంపుతున్నామని పేర్కొన్నారు. అనుమతులు వస్తే టెంపుల్ టూరిజం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.

# టిడిపి సోషల్ మీడియా దుష్ప్రచారంపై తక్షణ చర్యలు తీసుకోవాలి

## జిల్లా ఎస్పీ కి వినతిపత్రం అందజేసిన శత్రుచర్ల పరీక్షిత్తు రాజు, అలజంగి జోగారావు



**పార్వతీపురం, నవంబరు 9 ( నిజం చెపుతాం ప్రతినిధి ) :** వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై మరియు కుటుంబంపై తప్పుడు ప్రచారం చేస్తు, వారి ఫోటోలను మార్ఫింగ్ చేస్తూ వ్యక్తిత్వ వాహనానికి పాల్పడుతున్న టిడిపి సోషల్ మీడియా కార్యకర్తలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏస్. వి మాధవ్ రెడ్డి కి పార్వతీపురం మన్యం జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్తు రాజు, మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో పార్టీ ముఖ్య ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో కలిసి వెళ్లి రాతపూర్వకంగా వినతి పత్రాన్ని అందజేశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పైన మరియూ ఆయన కుటుంబంపై లేనిపోని అసత్య ప్రచారాలు చేస్తూ, వారి ఫోటోలు మార్ఫింగ్ చేస్తూ వ్యక్తిత్వహననానికి పాల్పడుతూ టిడిపి సోషల్ మీడియా శ్రేణులు విస్తృతంగా దుష్ప్రచారం చేయడం జరుగుతుందని, అలా ఎవరైతే దుష్ప్రచారం చేస్తున్న వారందరి వివరాలను కూడా లెటర్లో పొందుపరుస్తూ మీకు రాతపూర్వకంగా వినతిపత్రం అందజేయడం జరుగుతుందని కావున మీరు తక్షణమే వారిపై చర్యలు తీసుకొని ఇంతటితో ఆపేలా చూడాలని ఎస్పీ ని కోరడం జరిగినది. అలానే వైసీపీ సోషల్ మీడియా సభ్యులపై పార్వతీపురం నియోజకవర్గంలో పాటు జిల్లా వ్యాప్తంగా కూడా స్థానిక పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్లు వాళ్ళని స్టేషన్లకు పిలిపించి వారిపై కేసులు పెడతామని పలు రకాలుగా వేధించడం, భయపెట్టడం జరుగుతుందని కావున ఈ చర్యలను కూడా తక్షణమే ఆపేలా చూడాలని ఎస్పీని కోరడం జరిగినది. దీంతో పాటుగా సాలూరు పట్టణం లో సాక్షి బ్యూరో పై అక్రమంగా కేసు బనాయించి వేధించడం జరుగుతుంది అని కావున దానిపైన కూడా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ని కోరడం జరిగినది. చట్టానికి లోబడి పోలీస్ యంత్రాంగం నడుచుకొని జిల్లాలో శాంతిభద్రతలు సాఫీగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జీకే వీధి మండలంలో జనరల్,ఆర్థిక నిధులు పక్కదారి పట్టాయి

## జనరల్, నిధులు పై సమగ్రంగా విచారణ చేపట్టాలి : వైస్ ఎంపీపీ చప్పగెడ్డ ఆనంద్



**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా నవంబర్ 9 :** జికెవీది మండలం 2021నుండి2024 సంవత్సరాల కాలంలో వచ్చిన 15,14,13,వ, మరియు, జనరల్,ఆర్థిక నిధులు పక్కదారి పట్టాయని వైస్ ఎంపీపీ ఆనందరావు, ఎంపీటీసీలు నాగమణి, సరస్వతి ఆరోపించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా,జికెవీది మండలం కి వచ్చిన 15,14,13, ఆర్థిక సంఘం నిధులు మరియు జనరల్ నిధులు ఎం పిటిసి, లకు, తెలియకుండా, మండల వైయస్సార్ పార్టీ నాయకులు , మరియు కొంతమంది ప్రభుత్వ అధికారులు కలిసి నిధులను వారి ఇష్ట రాజ్యంగ, పనులు చేయకుండానే, నిధులు స్వాహా చేశారని తెలిపారు. ఈవిషయం పై గౌరవఎం పిటిసిలు, జనరల్ బాడీ, సమావేశంలో అడిగితే, ఎంపిపి, ఎంపిడిఓ, సరైన సమాధానం చెప్పటం లేదన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన,15,14,13, మరియు జనరల్, నిధులు పై సమగ్రంగా విచారణ జరిపి దీనికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, వచ్చిన నిధులు పై శ్వేత పత్రం కూడ విడుదల చేయాలని కోరారు.

# పీఠాధిపతుల ఆశీస్సులు తీసుకున్న టీటీడి పాలక్ మండల సభ్యులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా జగ్గంపేట ( నిజం ప్రతినిధి ) నవంబర్ 9 :** తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసి తిరుపతి నుండి బయలుదేరిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు పలువురు పీఠాధిపతులు ఆశీస్సులు అందించారు. రేణిగుంట విమానాశ్రయంలో కుర్తాల పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ సిద్దేశ్వర నంద భారతి స్వామి వారు జ్యోతుల నెహ్రూ కుటుంబ సభ్యులను దీవించి ఆశీస్సులు అందించారు. అనంతరం కనెక్టివిటీ విమానంలో శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్న ఆయనను శృంగేరి పీఠం తెలుగు రాష్ట్రాల ప్రతినిధి బంగారయ్య శర్మ జ్యోతుల నెహ్రూను కలిసి ఈనెల 26వ తేదీ గండేపల్లి మండలం నాయకంపల్లి గ్రామంలో భారతదేశంలోని అతిపెద్ద అగ్నిహోత్రుని ఆలయం శంకుస్థాపన పనులపై చర్చించారు. అనంతరం నెహ్రూకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల నెహ్రూ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పర్యాటకరంగాన్ని కొత్త పుంతలు తొక్కిస్తాం : చంద్రబాబు

**ఒకటి తరువాయి**

పిపిపి విధానంలో సంపద సృష్టికి అపార అవకాశాలున్నాయని, నాలెడ్జ్ ఎకానమిలో పెనుమార్పులు వస్తున్నాయన్నారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక విధానంతో కృషి చేస్తున్నట్లు సిఎం వెల్లడించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సమస్య ఉంటే టూరిజం రాదని, ప్రశాంత వాతావరణం ఉంటే ప్రపంచం మొత్తం రాష్ట్రానికి వచ్చే పరిస్థితి వస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని వెంటిలేటర్‌పైకి నెట్టివేసిందని, రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే బయటకు తీసుకొస్తున్నామని సిఎం పేర్కొన్నారు. రాష్ట్రాన్ని ప్రమోట్ చేయడానికి, రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలు పెంచడానికి . ఉపాది ఉద్యోగావకాశాలు సృష్టించడానికి అందుబాటులోని అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

**టూరిజం డెస్టినేషన్‌గా ఎపి**

ఆంధ్రప్రదేశ్‌ను టూరిజం డెస్టినేషన్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. సీ ప్లేన్ ద్వారా విజయవాడ ప్రకాశం బ్యారేజీ నుంచి బయల్దేరి శ్రీశైలం పాతాళగంగ వద్ద ఏర్పాటు చేసిన జెట్టి వద్ద దిగారు. దీంతో సీ ప్లేన్ ప్రయోగం విజయవంతమైంది. అక్కడి నుండి రోప్‌వే ద్వారా శ్రీశైలం ఆలయానికి చేరుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అటవీ, దేవాదాయ, పర్యాటక శాఖ మంత్రులతో కమిటీ వేసి శ్రీశైలం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామని చెప్పారు. నల్లమల అడవులను పర్యాటకంగా అభివృద్ధి చేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. మార్చి నుంచి రెగ్యులర్ సీ ప్లేన్ ఆపరేషన్స్ ప్రారంభిస్తామని తెలిపారు. గండికోటకు కూడా సీ ప్లేన్ నడుపుతామన్నారు. గండికోట అభివృద్ధికి రూ.80 కోట్ల నిధుల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. అరకు, లంబసింగి, రిషికొండ, తిరుపతి వంటి పట్టణాలను కలపగలిగితే పర్యాటకం బాగా అభివృద్ధి చెందుతుందన్నారు. రూ.440 కోట్లతో నిర్మించిన పోలవరం డయాఫ్రమ్ వాల్‌ను నాశనం చేశారని, దీనిని రూ.990 కోట్లతో సమాంతరంగా కడుతున్నామని తెలిపారు. ఓర్వకల్లును డ్రోన్ సిటీగా ప్రకటించామని, డ్రోన్ పైలెట్లను తయారు చేస్తామని వివరించారు. గోదావరి నుంచి బనకచర్లకు నీళ్ళు తెస్తామన్నారు. ఆత్మకూరు, శ్రీశైలం రోడ్డుపై కూడా శ్రద్ధ పెడతామని తెలిపారు. అనంతరం రోప్‌వే ద్వారా పాతాళగంగ చేరుకుని అక్కడి నుండి సీ ప్లేన్ ద్వారా విజయవాడకు తిరుగు ప్రయాణం అయ్యారు. ముఖ్యమంత్రి పర్యటనలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేశ్, ఎన్ఎండి ఫరూక్, బిసి జనార్ధన్ రెడ్డి, ఎంపి బైరెడ్డి శబరి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, కలెక్టర్ జి.రాజకుమారి, డిఐజి కోయ ప్రవీణ్, ఎస్‌పి అధిరాజ్ సింగ్ రాణా, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# 13 జోన్లుగా అమరావతి

**అమరావతి ( నిజం న్యూస్ ) :** ఏపీ రాష్ట్ర రాజధాని నగరం అమరావతి అభివృద్ధిలో ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం నవ నగరాలుగా ఉన్న అమరావతి నగరాన్ని 13 జోన్లుగా ప్రభుత్వం విభజించింది. దీనిలో ఆరు జోన్లను ప్రాధాన్యత జోన్లుగా గుర్తించింది. అమరావతి గవర్నమెంటు కాంప్లెక్స్ ఏరియాను రెండు జోన్లుగా విభజించారు. మొత్తం ఆరు జోన్లలో 12,894 ఎకరాలను తొలిదశలో అభివృద్ధి చేయనున్నారు. దీనిలో అమరావతి గవర్నమెంటు కాంప్లెక్స్(ఎజిసి)కి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. . తాజాగా నిర్ణయించిన జోన్ల విధానంలో ఒకటి నుండి 12 జోన్లు ఏర్పాటు చేసి మరొక జోన్‌ను 12ఏగా పేర్కొన్నారు. నెదర్లాండ్స్ సహకారంతో కాలువలు, రిజర్వాయర్లు నిర్మించాలనుకున్న ప్రాంతమంతా ప్రాధాన్యత జోన్లో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం అభివృద్ధి చేయానుకున్న జోన్లలో 1,2,3,6,7,10జోన్లు ఉన్నాయి. వీటిల్లో ఒకటీ రెండు జోన్లు అనంతవరం, శాఖమూరు పరిధిలో ఉండగా అక్కడ క్రీడా పాలసీని అమలు చేయనున్నారు. ఈ రెండు జోన్లలో కలిపి 4237.34 ఎకరాల పరిధిలో విస్తరించి ఉంది. అలాగే మూడు, ఆరు జోన్లు శాఖమూరు, కొండమరాజుపాలెం, రాయపూడి, లింగాయపాలెం పరిధిలో ఉన్నాయి. ఇది వాటిల్లో ప్రతిపాదిత ఎజిసి నిర్మించనున్నారు. 4241.57 ఎకరాల పరిధిలో ఈ జోన్లు విస్తరించి ఉన్నాయి. ఏడో జోన్లో లింగాయపాలెం, ఉద్దండ్రాయునిపాలెం, మందడం, తాళ్లాయపాలెం, వెంకటపాలెం ఉన్నాయి. ఈ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టనున్నారు. ఇది 2060.13 ఎకరాల్లో ఉంది. పదోజోన్ పరిధిలో నీరుకొండ, ఐనవోలు, కురగల్లు ప్రాంతాలున్నాయి. ఇక్కడ రిజరాయర్లు, విద్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు. పదో జోన్ మొత్తం 2355.52 ఎకరాల పరిధిలో విస్తరించి ఉంది. వీటిల్లో ఆరోజోన్ పరిధిలో పాలవాగు రిజర్వాయర్, పదోజోన్ పరిధిలో కొండవీటివాగు రిజర్వాయర్ నిర్మించనున్నారు. వీటికితోడు అమరావతి సీడ్ డెవలప్‌మెంట్ ఏరియాను ప్రత్యేక ప్రాంతంగా గుర్తించారు. త్వరలోనే వీటికి సంబంధించి టెండర్లు పిలవనున్నారు. వీటిల్లోనే శాకమూరు చెరువును కూడా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలనే ఆలోచన చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే నీరుకొండకు ఆనుకుని ఉన్న ప్రాంతంలో గతంలో మాస్టర్‌ప్లానులో పేర్కొన్న విధంగా పార్కులు అభివృద్ధి చేస్తామని, ఎజిసికి సమాంతంగా రెండువైపులా పార్కులు వస్తాయని అధికారులు చెబుతున్నారు. అలాగే వాటర్‌బాడీస్ కూడా ఈ జోన్లోనే ఉన్నాయని, వాటిని వీలైనంత త్వరగా అభివృద్ధి చేయాల్సి ఉందని పేర్కొన్నారు. వీటిల్లో ముఖ్యంగా రిజర్వాయర్ల నిర్మాణాన్ని ప్రాధాన్యతగా తీసుకున్నామని, అలాగే గ్రావిటీ కెనాల్స్‌నూ పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు.

# కాకినాడ కేంద్రంగా పీపుల్స్ వరల్డ్ కమీషన్ నిర్వహణకు ఏర్పాట్లు

**కాకినాడ జిల్లా ( నిజం న్యూస్ బ్యూరో ) నవంబర్ 9 :** కాకినాడ కేంద్రంగా పీపుల్స్ వరల్డ్ కమీషన్ ఆన్ డ్రాఫ్ట్ అండ్ ఫ్లడ్ పనిచేసే విధంగా భవిష్యత్ కార్యాచరణ జరుగుతుందని సంస్థ జాతీయ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం నాడు కిరణ్ కంటి ఆసుపత్రి మీటింగ్ హాలులో సంస్థ ముఖ్య సలహాదారు డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్ అధ్యక్షతన కాకినాడ జిల్లా చాప్టర్ సమావేశాన్ని జిల్లా కన్వీనర్ ప్రెసింగి ఆదినారాయణ నిర్వహించారు. కాకినాడ సామర్లకోట ఉప్పుటేరు కెనాల్ ప్రక్షాళన ఓం భవనం ప్రగతి ఎం ఎస్ ఎన్ చార్టీస్ పరిరక్షణ శాంతి ఆశ్రమం అభివృద్ధి బుడమేరు వాగు వరదల అంశాలను ప్రధానంగా చర్చించారు. సంబధిత అంశాలపై నాలుగు కమిటీలను జిల్లా ప్రతినిధులతో నియమించారు. ప్రతి నెల జిల్లా సమావేశం నిర్వహణ చేయాలని తీర్మానించారు. పర్యావరణ హితం ముంపునివారణ కరువువిముక్తి ఆధ్యాత్మిక చారిత్రాత్మక ప్రకృతి వారసత్వ సంపదలను గుర్తించి పరిరక్షించే చర్యలకు పీపుల్స్ వరల్డ్ కమీషన్ ఆన్ డ్రాఫ్ట్ అండ్ ఫ్లడ్ జాతీయ ప్రభుత్వేతర సంస్థ సేవలందిస్తుందని డాక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ప్రధాన అంశాలపై ఏర్పాటైన నాలుగు కమిటీలు కార్యాచరణ నివేదికలను అందిస్తారన్నారు. జిల్లా చాప్టర్ అధ్యక్షులుగా పద్మశ్రీ డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రెసింగి ఆదినారాయణ, ఉపాధ్యక్షులుగా లక్కరాజు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ చిట్ల కిరణ్ కుమార్, కార్యదర్శిగా దూసర్లపూడి రమణరాజు, ట్రెజరర్ గా నందమూరి వినోద్ కుమార్, గౌరవ సభ్యులుగా చిలుకూరి రాంకుమార్, కోకా మృత్యుంజయరావు, సీమకుర్తి సురేఖ,డాక్టర్ శాంతి విజయ పాల్, ఎపి జె విను, నందిగం కిషోర్ కుమార్, ఆలపాటి శ్రీనివాసరావు, వక్కలంక రామకృష్ణ, చిక్కాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, దుగ్గన బాబ్జీ, ఆకుల ప్రవీణ్ ఎన్నికయ్యారు. పులి సతీష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# శలపాక బాధితులకు మంత్రి సుభాష్ పరామర్శ

## - బాధితులకు న్యాయం, సాయం చేస్తామన్న మంత్రి


**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా , కాజులూరు, నవంబర్ 9 ( నిజం న్యూస్ ) :** గడిచిన దీపావళి రోజున శలపాకలో ముగ్గురు హత్యకు గురైన నేపథ్యంలో,బాధిత కుటుంబాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శనివారం సాయంత్రం పరామర్శించారులి. ఈ అమానుష ఘటనలో ముగ్గురు మృతి చెందగా , ఒకరు తీవ్ర గాయాల పాలైన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో భర్తలను కోల్పోయి దీనస్థితిలో ఉన్న రెండు కుటుంబాలును మంత్రి సుభాష్ పరామర్శించి ధైర్యం చెప్పారు ఘటనకు కారణమైన నిందితులకు శిక్ష పడేలా చట్టం తన పని తాను చేస్తుందని ధైర్యం కోల్పోవద్దని ఓదార్పు చెప్పారు. బాధితులకు ప్రభుత్వపరంగా అందాల్సిన సహాయం పాటు, వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటామన్నారు.మృతుడు బత్తుల రమేష్ కు 6 నెలల పసి బిడ్డ ఉన్నాడని తెలుసుకొని చలించిపోయిన మంత్రి సుభాష్ ఆ బిడ్డ పేరున కొంత సొమ్ము బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే బాధితురాలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. మరోసారి శలపాక గ్రామాన్ని సందర్శిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి మాట్లాడుతూ...ప్రశాంతతకు మారుపేరైన పల్లెల్లో ఇలాంటి విషాదకర సంఘటన జరగటం విచారకరమన్నారు.హత్యలు జరిగిన కారణాలపై పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడామని, ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించామన్నారు. గ్రామంలో శాంతి, సామరస్యం పునరుద్ధించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలు ఐక్యమత్యంతో తమ జీవనం సాగించాలని కోరారు. కూటమి ప్రభుత్వ హయాంలో హింసాత్మక ఘటనలకు తావులేదని మంత్రి సుభాష్ అన్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు అన్నారు.మంత్రి సుభాష్ వెంట కూటమి నాయకులు, పోలీస్ అధికారులు ఉన్నారు.



# ఏలూరు జిల్లాలో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు..పవన్ కల్యాణ్ సీరియస్

**ఏలూరు ( నిజం న్యూస్ ) :** ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాధపురంలో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరిపినట్లు అధికారులు నిర్ధారించారు. ఈనెల 1వ తేదీన ద్వారకా తిరుమల మండలం ఐ యస్ జగన్నాధపురంలో దీపం 2 కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో కొండ దిగువున గ్రావెల్ తవ్వకాలను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిశీలించారు. తవ్వకాలపై విచారణ చేసి తనకు రిపోర్ట్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో యంత్రాంగం కదిలింది. 20.95 ఎకరాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా రెడ్ గ్రావెల్ తవ్వకాలు జరిగినట్లు అధికారులు నిర్ధారణ చేశారు. సుమారు 6 లక్షల క్యూబిక్ మీటర్లు అక్రమంగా రెడ్ గ్రావెల్ తవ్వకాలు జరిగినట్లు గుర్తించారు. ఒకచోట పర్మిషన్ తీసుకుని మరొకచోట తవ్వినట్టు గుర్తించారు. బాధ్యులైన రెవెన్యూ , మైనింగ్ అధికారులకు కలెక్టర్ వెట్రిసెల్వి షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నారు. తవ్వకాలు జరిపిన బెకెమ్ ఇన్‌ఫ్రా సంస్థకు కూడా నోటీసులు పంపించారు. భారీ తవ్వకాల కారణంగా కొండపై పచ్చదనం దెబ్బతిన్నట్లు గుర్తించారు. విచారణ చేసి అటవీ శాఖ అధికారులు నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం అక్రమ తవ్వకాలు జరిగిన కొండ పక్కన మరో కొండపై జోరుగా గ్రావెల్ తవ్వకాలు సాగుతున్నాయి. వీటిపై కూడా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఏపీలో ప్రభుత్వం మారి నెలలు గడుస్తున్నప్పటికీ సహజ వనరుల దోపిడీ యథావిధిగానే కొనసాగుతోంది. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ అక్రమార్కుల దందా మాత్రం ఆగడంలేదు. ఎవరు అధికారంలో ఉంటే.. వారితో సన్నిహితంగా ఉంటూ ప్రభుత్వ భూములు, కొండవాలు ప్రాంతాల్లో మట్టి, గ్రావెల్ తవ్వకాలు యథేచ్ఛగా సాగిస్తున్నారు. రియల్ ఎస్టేట్ వెంచర్లు, లేఅవుట్‌లలో మెరక పనులకు గ్రావెల్, మట్టి తరలించి భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో సహజ వనరులను యథేఛ్ఛగా దోచుకున్నారు. గనుల శాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా, సీనరేజ్ చెల్లించకుండా మట్టి, గ్రావెల్‌ను భారీఎత్తున తవ్వుకున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సహజ వనరుల దోపిడీకి చెక్ పడుతుందని ప్రజలు భావించారు. కానీ ఎక్కడా మార్పు కనిపించడం లేదు. అధికారంలో ఉన్న పార్టీల నాయకుల సహకారంతో మట్టి, గ్రావెల్ అక్రమల తవ్వకాలు, రవాణాను ఎప్పటిలానే కొనసాగిస్తున్నారు. జిల్లాలో ఎక్కడా మట్టి, గ్రావెల్ తవ్వకాలకు అనుమతులు ఇవ్వలేదని గనుల శాఖ అధికారులు చెబుతున్నారు. అయిన కొన్ని గ్రామాల్లో గ్రావెల్ తవ్వకాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఎవరికీ అనుమానం రాకుండా, అధికారుల దాడుల నుంచి తప్పించుకునేందుకు రాత్రి పది గంటల తర్వాత ఎక్స్‌కవేటర్‌తో గ్రావెల్ తవ్వి, భారీ డంపర్ లారీలు, టిప్పర్లు, టాక్టర్లతో తరలిస్తున్నారు. తెల్లవారుజామున నాలుగు గంటలకల్లా తవ్వకాలు, రవాణాను ఆపేస్తున్నారు. ఏలూరు జిల్లా చుట్టూ పక్కల పలు పరిశ్రమలు అధికంగా ఉన్నాయి. చేయడానికి, అంతర్గత రోడ్ల నిర్మాణానికి పెద్ద మొత్తంలో గ్రావెల్, మట్టి అవసరం. అక్రమార్కులు ఆయా రియల్ ఎస్టేట్ వ్యాపారులను సంప్రదించి గ్రావెల్ లేదా మట్టి సరఫరాకు ఒప్పందం చేసుకుంటున్నారు. దూరాన్ని బట్టి ట్రాక్టర్ గ్రావెల్ రూ.3-4 వేలు, లారీ అయితే రూ.6-8 వేలు వసూలు చేస్తున్నారు. ఇందులో సగం సొమ్ము గ్రావెల్ తవ్వకాలు, రవాణాకుపోను మిగిలిన సగం సొమ్ము అక్రమార్కులకు మిగులుతోంది. రూపాయి కూడా పెట్టుబడి లేకుండా ఇబ్బడిముబ్బడిగా ఆదాయం వస్తుండటంతో అక్రమార్కులు ఎక్కడపడితే అక్కడ గ్రావెల్ తవ్వేస్తున్నారు. గతంలో కొంతమంది వైసీపీ నాయకులు, వీరితో చేతులు కలిపి భారీ మొత్తంలో కూడబెట్టుకున్నారు. అక్రమార్కులు ఇప్పుడు కూటమి పార్టీలకు చెందిన కిందిస్థాయి నాయకులతో లోపాయికారి ఒప్పందాలు చేసుకుని గ్రావెల్, మట్టి తవ్వకాలు, రవాణా చేస్తున్నారు. ప్రభుత్వ భూముల్లో యథేచ్ఛగా మట్టి, గ్రావెల్ తవ్వకాలపై పోలీసు, రెవెన్యూ, గనుల శాఖల అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. మొక్కుబడిగా దాడులు నిర్వహించి గ్రావెల్ తరలిస్తూ ట్రాక్టర్లు, లారీలు పట్టుబడితే అరకొరగా జరిమానా విధించి వదిలేస్తున్నారు. ఒకవేల రాత్రి గస్తీ పోలీసులు గ్రావెల్ రవాణా చేస్తున్న వాహనాలను పట్టుకుంటే... స్థానిక నేతల ఒత్తిళ్లతో మొక్కుబడిగా జరిమానా విధించి, తమ వాటా సొమ్ము తీసుకుని వాహనాలను విడిచిపెట్టేస్తున్నారు. ఇటువంటి సంఘటనలు ఏలూరు జిల్లాలోని పలు మండలాల పరిధిలో అధికంగా జరుగుతున్నాయి. మట్టి, గ్రావెల్ తవ్వకాలకు అనుమతి ఇవ్వలేదని అధికారులు స్పష్టం చేశారు.





EDITOR : KRANTHI KUMAR , Published from Chaithanya publication, Vijayawada, Hyderabad , E-MAIL : Varshaspurthi@gmail.com , CELL NO : 9848581888